నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 24 మార్చి 2025 పేజీలు 8




మండలాల్లో..

# అకాల వర్షం అపార నష్టం

మండలాల్లో శనివారం కురిసిన అకాల వడగండ్లతో కూడిన వర్షం కురవడం తో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. పంట కొంత మేరకు కోత దశలో ఉండగా మరి కొంత కోసిన పంట ఆరబెట్టగా ఈ అకాల వర్షాల వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని పంట పూర్తిగా దెబ్బ తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 2లో





- శ్రీశైల క్షేత్రానికి పెరుగుతున్న కన్నడ భక్తుల రద్దీ

# శ్రీగిరి.. ఆధ్యాత్మిక దారి

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** హృదయాంతరాల్లో ఉప్పొంగే భక్తి, అచంచలమైన విశ్వాసంతో తమ పుట్టించి ఆడపడుచుగా బావించే భ్రమరాంబా దేవికి చీరె,సారె సమర్పించేందుకు కన్నడిగులు శ్రీగిరికి తండోప తండాలుగా తరలి వస్తున్నారు.కన్నడ భక్తదండు కొండ కోనలు దాటి ఆధ్యాత్మిక పరవశంతో ముందుకు సాగుతున్నారు. అమ్మవారికి కాలిబాటన వెళ్లి చీర,సారె, గాజులు,ఒడిబియ్యం,పసుపు కుంకుమలతో మొక్కులు తీర్చుకుంటారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తుల రాకతో శ్రీశైల క్షేత్రం కిటకిటలాడుతోంది. మండుటెండలు,ఆకలి దప్పులు భక్తిభావం ముందు అడ్డురావని అచంచల విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు.శివనామ స్మరణతో నల్లమల మార్మోగుతోంది.కర్నాటక, మహారాష్ట్ర నుంచి దాదాపు 800 నుంచి వెయ్యి కిలోమీటర్ల వరకు నడిచి వెళ్తున్నారు..




2లో

బీజేపీ బలోపేతానికి

# కృషి చేద్దాం

- నామినేటెడ్ పదవుల్లో అర్హులకు అవకాశం
- జిల్లాలోని 36 మండలాల్లో బీజేపీ ఎదగాలి
- పార్టీ సంస్థాగత నిర్మాణానికి ప్రాధాన్యత
- బీజేపీ సంఘటన మంత్రి మధుకర్ జీ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మధుకర్ జీ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో** భారతీయ జనతాపార్టీ సంస్థాగత నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ సంఘటన మంత్రి మధుకర్ జీ అన్నారు. జిల్లాలో బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరు చేయాలన్నారు. నామినేటేడ్ పదవుల్లో పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి అర్హులకు అవకాశ ం కల్పించనున్నట్లు వెల్లడించారు. నంద్యాలలో ఆదివారం జయంతి వెజ్ వరల్డ్‌లో జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అధ్వర్యంలో బీజేపీ జిల్లా సంస్థాగత సమావేశానికి ఆయన ముఖ్యఅతిధి హాజరయ్యారు. ఆయనతోపాటు జోనల్ ఇంచార్జి బీట్రా శివనారాయణ, జిల్లా ఇంచార్జి రమేష్‌నాయుడులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. మధుకర్ జీ మాట్లాడుతూ జిల్లాలోని 36 మండలాల్లో బీజేపీ ఎదగాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో బీజేపీకి సముచిత స్థానం ఉంటుందన్నారు. జిల్లాల వారిగా అర్హులైన వారి పేర్లను రాష్ట్ర అధిస్టానానికి పంపించాలని కోరారు. ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ప్రకటిస్తున్న నేపథ్యంలో బీజేపీ నాయకులకు అవకాశాలు లభిస్తాయన్నారు. 36 మండలాల్లోని బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు పార్టీ బలోపేతంగా దిశగా ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. ఏ ఎన్నికలు వచ్చిన ప్రతి బూతులో పార్టీని బలోపేతం చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. అభివృద్ధిలో పరుగులు పెడుతున్న భారతదేశం వైపు ప్రతి ఒక్కరు చూస్తున్నారన్నారు. అభిరుచి మధు మాట్లాడుతూ ప్రధాన మోదీ వరుసగా మూడవ సారి గెలుపొంది భారత దేశాన్ని ప్రపంచ ఆగ్రదేశాల సరసన నిలిపారన్నారు. 2లో



సమావేశంలో మాట్లాడుతున్న మధుకర్ జీ

ప్రభుత్వ ఆశయానికి..

# తూట్లు..!

- చెత్తను వదిలారు.. సందపను మరిచారు
- లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఎస్‌డబ్ల్యూపీసీలు
- వాడుకలో లేక అసాంఘిక కార్యకలాపాలకు వేదికలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ప్రభుత్వం దృష్టి పెట్టనుందా ?

2లో






చెత్త నుంచి సంపదను సృష్టించాలనే లక్ష్యంగా గతంలో ప్రభుత్వాలు లక్షల రూపాయలు వెచ్చించి చెత్త నుంచి సంపదను సృష్టించి తద్వారా గ్రామాల రూపు రేఖలు మార్చేందుకు గత ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయి. అయితే దేవుడు వరమిచ్చినా పూజారి కణకరించలేదనే సామతె వలె పంచాయతీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసినప్పటికీ వాటిని నిర్మించడానికి ఏర్పాట్లు చేసినప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది. చెత్త నుంచి సంపదను సృష్టించడానికి బండిఆత్మకూరు మండలంలో 15 గ్రామ పంచాయతీలలో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను (ఎస్‌డబ్ల్యూపిసి) చెత్త సంపద కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేశారు. అయితే వాటి నిర్వహణ లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా అవి దర్శనమిస్తు న్నాయి. ప్రభుత్వం ఒక్కో కేంద్రానికి రూ. 2. 5 లక్షల నుంచి రూ. 4. 5 లక్షల వరకు ఉపాధి నిధుల ద్వారా కొలతలను బట్టి ఆ కేంద్ర నిర్మాణాలను బట్టి నిధులు వెచ్చించడం జరిగింది. ఈ కేంద్రాలను నిర్మించి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ఈ రెండు శాఖల సమన్వయంతో ఈ కేంద్రాల నిర్వహణ చేపట్టాల్సి ఉంటుంది. గ్రామాల్లో ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఇళ్లల్లోని తడి, పొడి చెత్తలను సేకరించేందుకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు చెత్త రిక్షాలు, ట్రాక్టర్లను పంచాయతీలకు పంపిణీ చేయడం జరిగింది.

బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :

# భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందడుగు వేద్దాం



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌లు ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థులు ఐక్యమత్యంతో ముందడుగు వేసి దేశ అభివృద్ధికి పాటుపడదామన్నారు. పిడిఎస్‌యు ఆద్వర్యంలో : భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఆర్‌యులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం పోరాడుదామన్నారు. మతోన్మాద వ్యతిరేక పోరాటమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు రమణ,ఆర్‌యు నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్‌ఎఫ్‌ఐ ఆద్వర్యంలో** : భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో రాయలసీమ యూనివర్సిటీని కాపాడుకుందామని ఎస్‌ఎఫ్‌ఐ యూనివర్సిటీ కన్వీనర్ రామకృష్ణ అన్నారు. ఆదివారం భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఆర్‌యులో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భగత్‌సింగ్ నిజమైన దేశభక్తుడు అన్నారు.

# ఏప్రిల్ 12నుంచి శ్రీ రామాలయ శతాబ్ది బ్రహ్మోత్సవాలు



మాట్లాడుతున్న విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఏప్రిల్ 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నగరంలోని పేట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గల శ్రీ రామాలయ శతాబ్ది బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని వెంకటా చలపతి ఆలయంలో లలితా పీఠం వ్యవస్థాపకులు సుబ్రమణ్య స్వామి ఆలయ అర్చకులు మాళిగి హనుమేషాచారితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు 99సం॥లు పూర్తి చేసుకుని 100సం॥లోకి అడుగు పెడుతుందన్నారు. ఏప్రిల్ 16వ తేదీ సీతారాముల కళ్యాణోత్సవం, సాయంత్రం రథోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. హిందూ సమాజం అత్యంత వైభవంగా జరుపుకునే ఉత్సవం ఇది అన్నారు. హిందూ సమాజం ఊరేగింపుల పట్ల జాగ్రత్త వహించాలని తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో హిందూ ఉత్సవాలపై దాడులే లక్ష్యంగా కొన్ని సంస్థలు పెట్రేగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నీలి నరసింహ, భాను ప్రకాష్, ప్రాణేష్, చిలకలూరి నందకిషోర్, విఠల్‌శెట్టి, ద్వారకానాథ్, కమలాపురం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరి..ఆధ్యాత్మిక దారి

(మొదటిపేజి తరువాయి..)

**నల్లమల అరణ్య మార్గంలో 43 కి.మీ...**

పాదయాత్రగా తరలివచ్చే భక్తులు అరణ్యమార్గంలో 43 కి.మీ.,వాహనదారులు రహదారి వెంట ఆత్మకూరు నుంచి 120 కి.మీలు ప్రయాణించాల్సి ఉంటుంది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాదచారులు ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం చేరుకుని అక్కడ నుంచి ఆరణ్యమార్గంలో 43 కి.మీ ప్రయాణించాల్సి ఉంటుంది. వెంకటాపురం నుంచి నాగలూటి క్షేత్రానికి 8 కి.మీ,అక్కడి నుంచి పెచ్చెరు 14.5 కి.మీలు,భీముని కొలనుకు 13 కి.మీలు,శిఖరానికి 2.5 కి.మీ,అక్కడి నుంచి శ్రీశైలానికి 5 కి.మీలు నడవాల్సి ఉంటుంది.

**మొక్కులు తీర్చుకుంటూ..** మొక్కులు తీర్చుకోవడంలో కన్నడిగులది ఒక్కొక్కరిది ఒక్కో పద్ధతి,పాదచారులతో పాటు కాళ్లకు కర్రలు ఏర్పాటు చేసుకుని, స్వామి అమ్మవార్ల ప్రతిమలను పల్లకీ, రథంలో ఊరేగిస్తూ..మరి కొందరు మొక్కులు తీర్చుకునేందుకు భక్తితో తరలి వస్తారు.తమతో పాటు దేశ ప్రజలంతా బాగుండాలని భావిస్తారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నది వీరి కోరిక. బసవన్నలతో వెళ్లి అమ్మవారిని దర్శించుకోవడం కొందరి అనవాయితీ.

**కాళ్లకు కర్రలు ధరించి**

తమ ఇంటి ఆడపడుచు అయినా భ్రమరాంబ దేవి అమ్మవారికి మొక్కు తీర్చుకునేందుకు కాళ్లకు కర్రలు ధరించి నల్లమల మార్గంలో నడిచి సాహస యాత్రలో చేపడతారు.పుట్టింటి ఆడపడుచుకు భక్తితో చీరె,సారె సమర్పించడంలో ఎంతో ఆనందం ఉన్నట్లు వారు చెబుతున్నారు. అదరికీ మంచి జరుగుతుందని వారి నమ్మకమని వివరించారు.వీరి పాదయాత్రను చూసి భక్తికి నిదర్శనమని సామాన్యభక్తులు పేర్కొంటున్నారు.

# ముస్లీం పెద్దలను ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రజలంతా మత సామరస్యంతో అన్నదమ్ములుగా కలిసి మెలిసి ఉండాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నేడు బనగానపల్లెలోని ముస్లీం మైనార్టీ సోదరులను ఇఫ్తార్ విందుకు స్వయంగా మంత్రి ఆహ్వానించడం జరిగింది. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో పాల్గొని ముస్లీం మైనార్టీ సోదరులకు వ్యక్తిగతంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత నిధులతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం గతం నుండి ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 26వ తేదీన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న క్రమంలో ముస్లీం మత పెద్దలుగా మౌజమ్, ఇమామ్‌లకు దుస్తులు పంపిణీ చేసి వారిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశయానికి తూట్లు..

(మొదటిపేజి తరువాయి..)

**చెత్త నుంచి సంపద సృష్టి ఇలా :** ఇళ్లల్లోని చెత్తను తడి చెత్తగా, పొడి చెత్తగా వేర్వేరు బుట్టల్లో వేయాలి. వాటిని గ్రామాల్లో నియమించిన కార్మికులు ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి రిక్షాలు, ట్రాక్టర్ల ద్వారా చెత్త సంపద కేంద్రాలకు తరలించాలి. కేంద్రాల్లో నిర్మించిన సిమెంట్ తొట్లలో చెత్తను వేరు చేస్తారు. పొడి చెత్తలో ఉండే ప్లాస్టిక్ వస్తువులు, అట్టలు, సీసాలు, చెక్క ముక్కలు, పేపర్లు, క్లాత్ వంటి వేరు చేసిన పొడి చెత్తను సిమెంట్ తొట్లలో నిల్వ చేశారు. కొంత సేకరణ అయిన తరువాత వాటిని విక్రయించి వచ్చిన నగదును పంచాయతీకి జమచేస్తారు. అదే విధంగా తడి చెత్తను చెత్త సంపద కేంద్రాల్లో ప్రత్యేకంగా నిర్మించిన తొట్లలో వేసి వర్మీ కంపోస్ట్‌ను తయారు చేస్తారు. తయారైన వర్మీ కంపోస్ట్‌ను గ్రామాల్లో రైతులకు విక్రయించి వచ్చిన నగదును పంచాయతీ ఖాతాలకు జమచేస్తారు. ఇలా చెత్త నుంచి సంపదను సృష్టించి పంచాయతీలకు ఆదాయం తీసుకు రావాలనే లక్ష్యంతో ఈ సంపద కేంద్రాలను నిర్మించారు. గ్రామాల్లో చెత్తను రోడ్ల పక్కన, కాల్వల్లో, ఊరి శివారు ప్రాంతాల్లో వేయడం, చెత్తను కాల్చివేయడం వంటివి చేయకుండా గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు ఆదాయం తీసుకురా వాలనేది ఈ పథకం ఉద్దేశం.

**అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా**

మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో (ప్రస్తుతం 20 గ్రామ పంచాయతీలు) ఆయా గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను గ్రామ శివారు ప్రాంతాల్లో నిర్మించారు. అవి వాడుకలో లేకపోవడంతో ఆ షెడ్ల కింద కొందరు పేకాట ఆడేందుకు, అదే విధంగా మందుబాబులకు అడ్డాగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. కనీసం సంపద సృష్టించకపోయినా చెత్తను ఆ కేంద్రాల వద్దకు తరలిస్తే ఇలాంటి ఆకతాయిలకు నిలయాలుగా మాంకుండా ఉంటాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త సంపద కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం :** చెత్త సేకరించడానికి పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు. తరలించేందుకు రిక్షాలు, ట్రాక్టర్లు ఉన్నాయి. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసేందుకు వేర్వేరు చెత్త బుట్టలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 15,000 పైచిలుకు చెత్త బుట్టలను గ్రామ పంచాయతీలకు అందజేయడం జరిగింది. అయినా కేంద్రాలను నిర్వహించక పోవడం అధికారుల నిర్లక్ష్యమేనని చెప్పవచ్చు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. రూ.లక్షలు వెచ్చించి కేంద్రాలను నిర్మించినప్పటికీ వీటిని ఉపయోగించడంలో లక్ష్యం చెత్త పాలైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని నిర్వహణలోకి తెస్తారా లేదా అని వేచి చూద్దాం.

# బీజేపీ బలోపేతానికి కృషి చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న అభిరుచి మధు



హాజరైన మండల అధ్యక్ష, కార్యర్శులు

(మొదటిపేజి తరువాయి..)

అన్ని రాష్ట్రాల్లో నేతలు, ముఖ్య నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. జిల్లాలో పార్టీని క్షేత్ర స్థాయిలో తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. జిల్లాలో పార్టీ బలపేతం దిశగా వేగంగా పావులు కదపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 222 మార్కెట్ యార్డు కమిటీలతో పాటు కమిటీ ఛైర్మెన్లు, 21 ప్రధాన దేవాలయాల్లో పాలక మండళ్లతో పాటు వివిధ నామినేటేడ్ పద వుల్లో పార్టీకి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మేడా మురళీధర్, న్యాయవాది నర్సింగరావు, బీవీ సుబ్బారెడ్డి, ఎస్వీ రమణ, స్వామిరెడ్డి, ఉపేంద్రరెడ్డి, కశెట్టి కృష్ణమూర్తి, ఇంటి ఆదినారాయణ, నిమ్మకాయల సుధాకర్ , షబానా, చల్లా దామోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నంద్యాలకు వచ్చిన మధు కర్‌జీని అభిరుచి మధు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.

# మండలాల్లో..అకాల వర్షం....అపార నష్టం



దెబ్బతిన్న మిరప పంట



నేలకొరిగిన మునగ పంటను చూపిస్తున్న రైతు

**కోవెలకుంట్ల, ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండలంలో శనివారం కురిసిన అకాల వర్షంతో, రేవనూరు గ్రామంలో వడగండ్లతో కూడిన వర్షం కురవడంతో మిరప, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. మిరప పంట కొంత మేరకు కోత దశలో ఉండగా మరికొంత కోసిన పంట ఆరబెట్టగా ఈ అకాల వర్షాల వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని పత్తి పంట పూర్తిగా దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసినప్పటి నుంచి రైతులకు ఈ ఏడాది ప్రకృతి సహకరించకపోవడంతో కాస్తో కూస్తో వచ్చిన పంటలు సైతం అకాల వర్షం, వడగండ్ల వాన గంట పాటు కురవడంతో నష్టం మిగిల్చిందని రైతులు వాపోతున్నారు. రేవనూరు, కలుగొట్ల గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వర్షంతో పంట పూర్తిగా తడిచిపోయి నాణ్యత తగ్గిందని నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని కోరారు. నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** అకాల వర్షానికి ప్యాపిలి మండలంలోని మునగ పంట రైతులు నష్టపోయారు. మండల పరిధిలోని ప్యాపిలి గ్రామానికి చెందిన కడితం బాల్‌రెడ్డి అనే రైతు తనకు ఉన్న పొలంలో మునగ పంటను సాగు చేశాడు. అయితే శనివారం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి, ఈదురుగాలులకు మునగ చెట్లు నేలకొరిగి దాదాపు రెండు లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. అలాగే ప్యాపిలి గ్రామానికి చెందిన మరో రైతు ఎర్రగుడి శేఖర్ తన పొలంలో మునగ పంటను సాగు చేశాడు. అయితే కురిసిన అకాల వర్షానికి మునగ చెట్లు విరిగిపోవడంతో సుమారు లక్ష వరకు ఆస్తినష్టం వాటిల్లిందని వాపోయాడు. అదేవిధంగా మండల పరిధిలోని పిఆర్.పల్లి, గుడిపాడు, నల్లమేకలపల్లె, జలదుర్గం గ్రామాల్లో అరటి తోటలు సైతం నేలకొరిగాయి, దీంతో తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు వాపోయారు.

# ఈ నెల 25న ఉమామహేశ్వరుడికి నృత్య నీరాజనం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** ఈ నెల 25వ తేదీ మంగళవారంనాడు యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మ మరియు బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ నటరాజ చారిటబుల్ ట్రస్ట్ ఉగాది పురస్కారాల్లో భాగంగా డాక్టర్ వంగీపురం నీరజాదేవి ఆధ్వర్యంలో ఉమామహేశ్వరులకు నృత్య నీరాజనం సమర్పిస్తున్నట్లు ఆలయ ఈ.ఒ చంద్రుడు, బండి మౌళీశ్వర రెడ్డి తెలిపారు.

# దేశ చరిత్రలో చెరగని సంతకం "భగత్ సింగ్ "బలిదానం.

## సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు..



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** తెల్లదొరలకు వ్యతిరేకంగా విప్లవాత్మక ఉద్యమాలు చేసి దేశ స్వాతంత్రం కోసం ఉరితాడును సైతం ముద్దాడిన భగత్ సింగ్ జీవితం నేటి తరానికి గొప్ప సందేశమని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు యం.శ్రీనివాసమూర్తి అన్నారు. ఆదివారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో నంద్యాలలోని పింగళి సూరన శాఖాగ్రంథాలయంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాహితీ స్రవంతి సభ్యులు, కవులు,ఉపాధ్యాయులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ సాహితీ స్రవంతి అనునిత్యం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటుంద న్నారు. సమాజంలో, సాహిత్యంలో క్రియాశీలకంగా ఉండే వారిని సభ్యులుగా చేర్చుకొని సాహితీ స్రవంతిని బలోపేతం చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. సాహితీ స్రవంతి ప్రధాన కార్యదర్శి డా.నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 23 ఏళ్ళ వయసులోనే భారతదేశ చరిత్రపై చెరగని ముద్ర వేసిన భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు నడవాలన్నారు. గ్రంథాలయ అధికారిని ఎస్ రాధాబాయి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల జీవితచరిత్రల పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని, వాటిని పాఠకులు వినియోగించుకో వాలన్నారు. . రోటరీ విద్యాసంస్థల అధినేత డి.వి సుబ్బయ్య మాట్లాడుతూ విప్లవవీరుడు భగత్ సింగ్ ఆలోచనలు, ఆశయాలు యువతకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. విశ్రాంత అధ్యాపకులు కళామురళి, ఉపాధ్యాయులు గోపాల్ , ప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ వ్యక్తిత్వాన్ని, సమాజం పట్ల ఆయన దృక్పథాన్ని అర్థం చేసుకొని మనమంతా సమాజం పట్ల బాధ్యతగా నడచుకోవాలన్నారు. కవులు అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్రలు భగత్ సింగ్ జీవితంపై ఆలపించిన కవితలు అందరిలో చైతన్యాన్ని నింపాయి. ఈ క సమావేశంలో సాహితీ స్రవంతి సభ్యులు రామచంద్రమూర్తి, రమేష్ బాబు, శివరామిరెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కీ.శే. దేవులపల్లి చెంచు సుబ్బయ్య రచించిన సాహిత్య పుస్తకాలను వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో పాఠకులకు అందజేశారు

# బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**ః– బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు**



ఐక్యత చాటుతున్న బిసి నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి, జాతీయ స్థాయిలో బిసిల కులగణన వెంటనే చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు అన్నారు. ఆదివారం నగరంలోని బి క్యాంపులో ఉన్న పూలే భవన్ నందు కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కలమిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70సం॥లు పూర్తవుతున్నా బిసిల హక్కులు పార్టీలు విస్మరిస్తూనే ఉన్నాయన్నారు. దేశం, రాష్ట్రంలో కానీ బిసిల జనాభా ప్రకారం చట్టసభల్లో ఎమ్మెల్యే, ఎంపి టికెట్లను అన్ని పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఆదిశగా నామినేటెడ్ పదవుల్లో బిసిలకు ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం ఇచ్చిందని గుర్తు చేశారు. నూతన కమిటీ ఎన్నిక ః– జిల్లా అధ్యక్షుడుగా మురళీమోహన్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలిగా రాజేశ్వరి, కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా బజారన్న,సహాయ కార్యదర్శిగా రవికుమార్, నిర్వాహక కార్యదర్శిగా నాగార్జున తదితరులు ఎన్నికయ్యారు.

# అభివృద్ధి పనులకు శ్రీ కారం చుట్టిన ఎంపిపి శ్రీ విద్య



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలో ఆదివారం అభివృద్ధి పనులకు మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీ బాపురం శ్రీవిద్య శ్రీ కారం చుట్టారు. ముందుగా స్థానిక ఎస్సీ కాలనీలో అర్ధాంతంగా ఆగి పోయిన అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ5లక లక్షలతో భూమి పూజ చేశారు. అలాగే లక్ష్మీ పేటలోని ఓహెచ్ ఆర్ ట్యాంకు నిర్మాణం పనుల మరమ్మతులకుగాను రూ 10 లక్షల పనులకు అమె భూమి పూజ చేశారు. అనంతరం ఎంపిపిశ్రీ విద్య. మండల వైసిపి కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో ఎన్నోసంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనం నిర్మాణానికి ఎంపిపి నిధులు నుండి రూ5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామన్నారు అలాగే లక్ష్మీపేటలో 30 ఏళ్ళ క్రితం నిర్మించిన ఓ హెచ్ ఆర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ ట్యాంకు మరమతులకు గాను సుమారుగా 10 లక్షల రూపాయలతో మరమ్మతులు చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. మాజీ ఎంపిపి రఘురామ్. ఎంపిడిఓ నాగరాజు స్వామి. ఇవోఆర్డీ జయరాముడు. ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ సాయి కుమార్. ముక్కరన్న. అర్లప్ప.సర్పంచ్ రామాంజనేయులు. ఇతర శాఖల అధికారులు. గ్రామ వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. .

# అమరవీరుల బలిదాన దినోత్సవం



అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో ఆదివారం అమరవీరుల బలిదాన దినోత్సవము జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ బిసి బాలల వసతి గృహం లో వసతిగృహం సంక్షేమ అధికారి ఎం సురేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు సి రామకృష్ణ మరియు విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా టి అమీర్ భాష మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భారత జాతీయ ఉద్యమంలో దేశ విముక్తి కోసం ఉరి కంభం ఎక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ స్మరించుకుంటూ వర్ధంతిని జరుపుకుంటూ ఘనమైన నివాళి అర్పిస్తున్నామన్నారు.

# ప్రమాదవశాత్తూ యువకుడు మృతి



మృతి చెందిన బావన్న (ఫైల్)

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ ః** గోనెగండ్ల మం డల పరిధిలోని వేముగోడు గ్రామానికి చెందిన బావన్న (35) అనే యువకుడు విద్యుతాఘాతంతో మృతి చెందినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. పోలీసులు, వ్రృతుని బంధువులు అందించిన సమాచారం మేరకు శనివారం సాయంత్రం వేముగోడు గ్రామంలో ఉరుములు, మెరుపులు, ఈదు రు గాలులతో కూడిన వర్షం కురిసింది. అయితే రాత్రి గ్రామానికి చెందిన బావన్న భోజనం చేసి ఇంటి మిద్దేపై పడుకునేందు కు మెట్లపై నుంచి మిద్దేకు ఎక్కుతున్నాడు. అయితే ప్రమాదవశాత్తు గాలికి ఇంటికి విద్యుత్ సరఫరా అయ్యే సర్వీస్ వైర్ తెగిపోయి మెట్ల పై పడింది. రాత్రి దీన్ని గమనించని బావన్న మెట్లు ఎక్కుతూ సర్వీస్వర్ తొక్కాడు. దీంతో విద్యుతాఘా తం తగలడంతో బావన్న అక్కడికక్కడే మృతి చెందాడు. బావన్న బార్య సనిత కూడా మిద్దెఎక్కిందుకు వెళ్లింది. అక్కడ సర్వీస్ వైర్ తగిలి మృతి చెందిన భర్త బావన్న ను గమనించి కేకలు వేయడంతో మృతుని బంధ వులు, అక్కడికి చేరుకున్నారు. మృతుని భార్య సునిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పొదుపు మహిళలకు పరీక్ష



పరీక్ష రాస్తున్న మహిళలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని పొదుపు సంఘాలకు సంబంధించి ఉల్లాస్ పరీక్ష నిర్వహించినట్లు ఏపీఎం శేఖర్ తెలిపారు. ఇందులో 750 మందికి గాను 630 మంది మహిళలు ఈ పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఇందులో 150 మార్కులకు గాను 48 మార్కులు మహిళలకు వస్తే వారికి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. కోవెలకుంట్లలో 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సెంటర్లలో ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించడం జరిగిందని ఇందులో ఉత్తీర్ణత సాధించిన మహిళలకు సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో 7 నుంచి 10, ఇంటర్ వరకు చదువుకునే అవకాశం ఉందని ఏపీఎం తెలిపారు.

# వైద్య శిబిరాన్ని పరిశీలించిన డిఎంహెచ్ఓ



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఉగాది పండుగ పురస్కరించుకుని కర్ణాటక ప్రాంతం నుంచి కాలినడకన శ్రీశైలం వెళ్లే శివ భక్తుల కోసం మండలంలో మండ్లెం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డిఎంహెచ్ఓ వెంకటరమణ పరిశీలించారు. శ్రీశైలం పాదయాత్రికులకు అందిస్తున్న వైద్య సేవలు, మందుల గురించి వైద్య అధికారిణి యశశ్విని అడిగి తెలుసుకున్నారు. డా.యశశ్విని, వైద్య సిబ్బందిని అభినందించారు. పాదయాత్ర ముగించే వరకు వైద్య శిబిరం నిర్వహించి సేవలు అందించాలని తెలిపారు.

# సమీక్షా సమావేశానికి అధికారులు హాజరుకావాలి

**– సమావేశానికి హాజరుకానున్న ఎమ్మెల్యే – ఎంపీడీఓ గోపీకృష్ణ**



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఏప్రిల్ మాసంలో జరిగే శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి తిరుణాల విషయాలపై చర్చించేందుకు నేడు మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమీక్షా సమావేశానికి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరవుతారని కావున మండల అధికారులు, తిరుణాల సంబంధిత అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ గోపీకృష్ణ అధికారులకు తెలిపారు. ఏప్రిల్ 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న తరుణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా, త్రాగునీటి వసతి, తదితర విషయాలపై సమావేశంలో చర్చించి ముంద స్తు చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. సమీక్షా సమావేశానికి అధికారులు హాజరుకావాలని తెలిపారు.

# వయోజన విద్యా పరీక్ష కేంద్రాలు సందర్శన



తనిఖీ చేస్తున్న ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** ఉల్లాస్ వయోజన విద్య పరీక్ష కేంద్రాన్ని ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. మండలంలోని హుసేనాపురం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్, పాలకొల్లు పాఠశాలలో వయోజన విద్య ద్వారా గత రెండు నెలల నుంచి విద్యా వాలంటీర్ల ద్వారా చదువురాని మహిళలకు చదవడం, రాయడంపై ఇచ్చిన ట్రైనింగ్‌పై పరీక్షలు నిర్వహించగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నెమలయ్య, ఏపిఎం వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల్లో అత్యవసర పరిస్థితులు - అత్యాధునిక సాంకేతిక వైద్యం

- ఎక్మో సిఆర్ఆర్‌టి లాంటి చికిత్సలు
- ఊపిరితిత్తులు, గుండె సంబంధిత కీలక వైద్యం, కిడ్నీ మార్పిడి పరిస్థితులు
- కర్నూలు కిమ్స్ కడల్స్‌లో వైద్యులకు వర్క్‌షాప్



వైద్యులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** చిన్న పిల్లల్లో ఒక్కోసారి అత్యవసర పరిస్థితులు ఏర్పడతాయని వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే అత్యాధునిక చికిత్సలు చేయాల్సి ఉంటుందని సీనియర్ వైద్య నిపుణులు తెలిపారు. పిల్లల్లో ఎక్మో, సిఆర్ఆర్‌టీ (కంటిన్యువ్ రీనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ)లాంటి చికిత్సలు చేయాల్సి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధివిధానాలపై రాయలసీమ వ్యాప్తంగా ఉన్న పలువురు చిన్న పిల్లల వైద్య నిపుణుల కోసం కర్నూలు కిమ్స్ ఆసుపత్రి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిషియన్స్(ఐఏపి) ఆద్వర్యంలో ఆదివారం ఒక కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సిఎంఈ) వర్క్‌షాప్ నిర్వహించారు. ఎక్స్‌ట్రా కార్పోరియల్ థెరపీస్ అంటే ఎక్మో, సీఆర్ఆర్‌టి ఇంకా పలు రకాల చికిత్స విధానాలపై అక్కడకు వచ్చిన చిన్నపిల్లల వైద్యులందరికి సమగ్రంగా వివరించారు. దాంతో పాటు అత్యాధునిక పరికరాలు కూడా అక్కడకు తీసుకొచ్చి వాటిపై ఎలా పనిచేయాలో తెలిపారు. ప్రత్యక్షంగా ఆయా పరికరాలను ఉపయోగించడం ద్వారా చిన్నపిల్లలు, శిశువులకు ప్రాణాపాయ పరిస్థితిలో అందించాల్సిన అత్యవసర వైద్య విధానాలపై సమగ్రంగా విశ్లేషించారు. అలాగే ఇటీవల కాలంలో చేసిన కొన్ని కేసుల గురించి ఆ విషయంలో ఎదుర్కొన్న సవాళ్లు, విజయవంతమైన సందర్భాల గురించి సమగ్రంగా చర్చించారు. రాయలసీమ ప్రాంతంలో ఇలా చిన్నపిల్లల సమస్యల విషయంలో నిర్వహించిన మొట్టమొదటి సిఎంఈ ఇదే కావడం గమనార్హమని ఐఏపి అధ్యక్షుడు డాక్టర్ విజయ్ ఆనంద్‌బాబు, కార్యదర్శి డాక్టర్ వి వీర రత్నాకర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ జెవెల్ ప్రకాష్ ఆనంద్‌లు తెలిపారు. ఆసుపత్రి సిఓఓ డాక్టర్ సునీల్ సేపూరి మాట్లాడుతూ కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యం అందించడంతో పాటు రాయలసీమ వైద్యులందరికి



అవగాహన కార్యక్రమాల నిర్వహణ ద్వారా సమాజానికి ఆధునిక వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఏపిఎంసి కాన్ఫరెన్స్ పరిశీలకుడు డాక్టర్ సుధాకర్, కిమ్స్ కడల్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ పరాగ్ డెకాటే, డాక్టర్ చేతన్ ఆర్. ముందాడ, డాక్టర్ బాబు, ఎస్. మదార్కర్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ సాహితి, డాక్టర్ అవినాష్‌రెడ్డి,డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలెండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు...



బాధితులను పరామర్శించిన గిరి మల్లేష్ గౌడ్

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గ్యాస్ సిలెండర్ పేలి ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా ముగ్గురు వ్యక్తులు కు తీవ్ర గాయలు అయిన సంఘటన కురువల్లి లో ఆదివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ఆలూరు మండలంలోని కురవల్లి గ్రామంలో తెల్లవారు జామున ట్రాక్టర్ లో గడ్డివాము తెచ్చేందుకు అటుగా వెళుతున్న వారికి వంట గ్యాస్ వాసన రావడంతో ఇంట్లో నిద్రపోతున్న గాయత్రి, గురుస్వామి దంపతులను లేపి మీ ఇంట్లో నుండి గ్యాస్ వాసన వస్తుందని తెలిపి వెళ్లగా నిద్రమబ్బులో లేచిన గురుస్వామి అగ్గిపుల్ల గీయడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి గురుస్వామి,8ఏళ్ల కొడుకు ధర్మ కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని ఆదోనిలో ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.ఇంటి గోడలు, పైకప్పు కూలిపోవడంతో కుటుంబం అంత నిరాశ్రయులు అయ్యారని గ్రామ ప్రజలు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడ్డ వారిని టీడీపి యువ నాయకులు గిరి మల్లేష్ గౌడ్ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

# ఉల్లాస్ పరీక్షలు ప్రశాంతం



పరీక్షలు వ్రాస్తున్న వయోజనులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ప్యాపిలి మండలంలో జరిగిన వయోజ నులు అనగా పొదుపు లక్ష్మిగ్రూ పులో ఉన్న సభ్యురాలు దాదాపు 1147 మంది ఉల్లాస్ పరీక్షలకు హజరై, పరీక్షలు వ్రాయడం జరిగిందని ఆదివారం గ్రామ సంఘం అసిస్టెంట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నేషనల్ సౌజన్యంతో గ్రామాల్లో చదువు చెప్పిన వారికి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 1400 మంది అభ్యాసకులు హజరై వారికి 9వ తరగతి వ్యాల్యు చేస్తే సర్టిఫికేట్లు నేషనల్ ఓపెన్ స్కూల్స్ కాని వారికి మరల చదువు చెప్పి పరీక్ష నిర్వహిస్తారన్నారు. ప్యాపిలి మండలంలో 82శాతం హజరైనట్లు, మొత్తం 60 కేంద్రాల్లో పరీక్ష జరగగా ఈ పరీక్షలకు 1147 మంది అభ్యాసకులు హజరై పరీక్షలు వ్రాశారన్నారు. ఈ కార్యక్రమాన్ని డోన్ ఏరియా కోఆర్డినేటర్ జి.మలికార్జునస్వామి, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ ఫయాజ్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్విజిలేటర్స్‌గా అంగన్‌వాడి టీచర్లు, ఎవల్యూషన్ చేసేందుకు గ్రామ సంఘం అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామాల వారిగా కోఆర్డినేట్ చేసేందుకు సిసిలు పాల్గొన్నారు.

# శ్రీ మా సుధ మహోత్సవం



జ్యోతి ప్రజల్వ చేసిన ప్రారంభిస్తున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ ఫుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి పీఠాధినతి సుభుదేంద్ర తీర్థ ఆధ్వర్యంలో శ్రీ మా సుధ మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా రాఘవేంద్ర స్వామి బృందావనానికి ప్రత్యేక పూజలు చేసి ఉంటజ శ్రీ మఠంలోని సభావేదికలో మఠం పీఠాధిపతితోపాటు మిగతా పీఠాధి పతి దీప యప్రజల్వలన చేసి మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేదికపై మాన్య న్యాయ సుధా విద్యార్థుల అనువా దం, అంతర్ దృష్టితో కూడిన వ్యాకర్థ బోస్టి ప్రదర్శించారు. శ్రీ విద్యా సాగర తీర్థ స్వామిజీ, కృష్ణపురం మఠం పీఠాధిపతి శ్రీమ వల్లభ తీర్థ స్వామీజీ, వేద తీర్థ స్వామిజీ, రామ ప్రీయ తీర్థులు, శ్రీ విదేంద్ర తీర్థులు, రాఘవేంద్రతీర్థుల పీఠాధిపతి సమక్షంలొ ఈ కార్యక్రమానికి శ్రీ మఠం పీఠాధిపతులందరికి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందకు భక్తులు దైవానుగ్రహం పొందారు.

# వయోజన విద్యపై మహిళలకు అవగాహన సదస్సు



మహిళలకు వయోజన విద్యపై తెలియజేస్తున్న ఉప సంచాలకులు చంద్రశేఖర్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల మండలంలోని చాపిరేవుల ఎంపీయుపి పాఠశాలలో ఆదివారం వయోజన విద్యపై మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించిన ట్లు వయోజనవిద్య ఉప సంచాలకులు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్య లుగా మార్చుటకు 28మండలాల్లో మొదటి విడతగా స్వయం సహాయక సంఘాలలో ఉన్న 26,785మందికి బోధన చేసినట్లు తెలిపారు. అక్షరాస్యతతో పాటు ఆర్థిక అక్షరాస్యతా, డిజిటల్ అక్షరాస్యత, క్రియాత్మక అక్షరాస్యతలను ఎస్‌హెచ్‌జి గ్రూప్‌లో ఉన్న నిరక్ష్యరాస్యులకు నేర్పించుటకు తమవంతు సహాయ సహకారాలను అందిస్తూ ఈకార్యక్రమం విజయవంతం చేయాలన్నా. నిరక్షరాస్యులకు లెక్కలు, చదవడం, రాయడం వంటిని నేర్పించడం జరుగుతుందన్నారు. వయోజన విద్యతో పాటు టాటా కన్సల్టెన్సీ వారితో నిరక్షరాస్యులైన పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధించుటకు, జీవన నైపుణ్యం, ఆర్థిక మెరుగుదల కొరకు తగిన మెళకువలను నేర్పించడం జరుగుతుందన్నార. ఈఏకార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీనివాసులు సందర్శించారు.

# డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన లక్ష్మన్న

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కర్నూలు పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం మూసానపూడి గ్రామానికి చెందిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మత్రాలయం జనసేన ఇంచార్జ్జి బి. లక్ష్మన్న మర్యాద పూర్వంగా కలిశారు. మంత్ర,ఆలయం నియోజకవర్గ సమస్యలు రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఐక్య వాల్మీకి, పోరాట సమితిలలపై విషయాలపై జనసేన పార్టీ బలోపేతం గురించి చర్చించాలని , ఆయన సానపుఏకూలంగా స్పందించడం జరనిగిందన్నారు. అలాగే వాల్మీకి బోయల గురించి ఎసీక్ట గురించి చర్చించారు.




# భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల ఆశయ సాధనకు పోరాడుదాం

### ః- కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల ఆశయ సాధనకు పోరాడుదామని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల 94 వర్థంతిని పురస్కరించుకుని డివైఎఫ్ఐ నాగేష్, సిఐటియు రాధాకృష్ణ, ఎస్ఎఫ్ఐ ఇస్మాయిల్ ఆద్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ వద్దనున్న గాంధీ విగ్రహం ముందు కొవ్వొత్తులు చేతబట్టి నివాళులర్పించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలు అర్పించి యువతకు ఆదర్శంగా నిలిచిన వారి ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేక మంది ప్రాణత్యాగాలు చేసిన వారిలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను వారు కొనియాడారు. రాజు, సుబ్బరాయుడు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రముఖ వైద్యులు శంకర్ శర్మ అన్నారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు వారికి క్రీడా పరికరాలను, టోపీలు,పండ్లు అందచేశారు. క్రీడల్లో పాల్గొంటే కలిగే ప్రయోజనాలను డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు. ఆరోగ్యంతో పాటు దేశాభిమానం క్రీడలు ఆడడం వల్ల కలుగుతుందన్నారు. ప్రస్తుతం ఉబకాయం ప్రమాదకరంగా ఉందని దాని నివారణకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వ్యాయామం చేయడం వల్ల మంచి హార్మోన్లు విడుదల అవుతాయన్నారు.




విద్యార్థులకు టోపీలు,పండ్లు అందిస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

# వయోజనుల విద్య పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏపీఎం అంబమ్మ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న వయోజనుల విద్య పరీక్ష కేంద్రాలను ఏపీఎం అంబమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారని, తదితర వివరాలను ఇన్విజలేటర్లను అడిగి తెలుసుకున్నారు. పరీక్షను సమయంలోపు రాసేలా చూడాలని తెలిపారు.



# తాగునీటి సమస్య లేకుండా చూడాలి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** వేసవిలో ఎండల తీవ్రంగా ఉన్నందున గ్రామీణా ప్రాంతాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపిపి శ్రీవిద్య సంబందిత శాఖ అధికారులను కోరారు. ఆదివారం పెద్దకడుబూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి శ్రీ విద్య అధ్యక్షుతన జరిగింది. ముందుగా మండల ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ సాయి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేదని అయితే ప్రజలకు తాగునీరందించే చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. అలాగే ఎంపి నిధుల కింద రూ8లక్షలతో 4మంచినీటిబోర్లు పంపుసెట్లు. జడ్పీ కింద రూ12.60లక్షలతో జడ్పీ హైస్కూల్. దొడ్డిమేకల. గవిగట్టు గ్రామాలో ఓ.హెచ్.ఆర్ ట్యాంకులకు మార్చి ఆఖరిలో నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే తాగునీటి పైపులైన్ మర్మతులకు గాను ప్రభుత్వానికి రూ70లక్షలతో జిల్లా కలెక్టర్ కు ప్రతి పాదనలు పంపించామని ప్రస్తుతం అన్ని గ్రామపంచాయతీల్లో తాగునీటి సమస్య లేదన్నారు. హెచ్ మురువణీ ఎంపిటిసి బేబి మాట్లాడుతూ తమ గ్రామంలో గ్రామ సచీవాలయం ముందు పైపులైన్లు వేశారు కాని తాగునీరు రావడం లేదని అమె సభ దృష్టికి తీసుకొచ్చారు. హనుమాపురం ఎంపిటిసి సభ్యురాలు నరవశశిరేఖా మాట్లాడుతూ ప్రతి మండల సర్వ సభ్య సమావేశంలో అధికారులు తమతమ ప్రగతి నివేదికను సభలోని సభ్యులకు అధికారులు ఎందుకు ఇవ్వడం లేదని అయాశాఖ అధికారులనుఅమె ప్రశ్నించారు. దీంతో ఎంపిడిఓ నాగరాజు స్వామి జోక్యం చేసుకుని వచ్చే సర్వ సభ సమావేశాలకు అధికారులు నుంచి నివేదికలు సభ్యులకు అందజేస్తామని ఆయన హమీ ఇచ్చారు.కల్లుకుంట గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఇస్మాయేలు మాట్లాడుతూ తమ గ్రామంలో శానిటేషన్ చేసి 3నెలలుఅవుతున్న పంచాయతీ కార్యదరి ఎందుకు రికార్డు చేయడం లేదని ఆయన ఇవోఆర్డీ జయరాముదుని ప్రశ్నించారు. అంతేకాకుండా మండలంలో ఏ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇవ్వని వేతనాలను పంచా యతీ కార్మికులకు ఇస్తున్నాని చెప్పా రు. వెంటనే ఎంపిడిఓ నాగరాజు స్వామి మాట్లాడుతూ ఏవైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు అయితే ఇవోఆర్డీ. పంచాయతీ కార్యదర్శిలతో మాట్లాడి బిల్లులు సకాలంలో మంజూరు చేయిస్తానని పలువురు సర్పం చులకు హామీ ఇచ్చారు. అధేవిధంగా నీటి పారుదల శాఖ ఎఈ రామాంజి మాట్లాడుతూ రభీసీజన్లో తుంగభద్ర దిగువ కాలువ కింద ఉన్న అయకట్టు భూములకు వచ్చే నెల ఏప్రిల్ 15వతేది వరకు సాగునీరు అందిం చేందుకు చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు. అలాగే ఆర్. అండ్. బి. ఎఈ మాట్లాడుతూ



ఎన్ డి. పి. ఏ కింద గత వైసిపి ప్రభుత్వం బైచిగేరి క్రాసురోడ్డు నుంచి మాలపల్లె రోడ్డు వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి రు22కోట్లు నిధులు మంజూరు చేసింది అయితే అనివార్య కారణాల వల్ల కూటమి ప్రభుత్వం సింగిల్ రోడ్డు నిర్మాణా నికి పెద్దకడుబూరు అండ్ మాలపల్లె రోడ్డు విస్తరణ పనులకు గాను రూ7.50కోట్లు. అలాగే ఎమ్మిగనూరు టు మాలపల్లె రోడ్డు విస్తరణ పనులకు రూ6కోట్లు నిధులు మంజూరైనట్లు త్వరలో పనులు కూడా ప్రారంభిస్తారని అయన అన్నారు. అలాగే ఎంపిపి శ్రీ విద్య మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే అయాశాఖ అధికారులు ప్రగతి నివేదికలను సభ్యులకు అంద జేస్తే వారు కూడా సమాచారం తెలుసుకుంటారని అమె అధికారులను కోరారు. ఈసమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు జాము రాజేశ్వరి ఎంపిడిఓ నాగరాజు స్వామి. ఇవోఆర్డీ జయరాముడు. ఎంఇఓ సువర్ణం సునీలియం. హౌసింగ్ ఏఈ. నాగన్న. టబిపి ఏఈ. రామాంజి. ఇతర శాఖల అధికారులు. ఎంపిటిసి సభ్యులు. సర్పంచ్ లు. ఐసిడిఎస్ మండల సూపర్ వైజర్ విజయ కుమారి. తదితరులు పాల్గొన్నారు.

# సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గడివేముల మేజర్ న్యూస్:** నంద్యాల సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్ సౌజన్యంతో మండల కేంద్రంలోని గడివేములలో ఆదివారం ఉచిత గుండె పరీక్షలు, బిపి, షుగర్ ఇతర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయి బాలాజీ హాస్పిటల్ అధినేత డాక్టర్ హరినాథ్ రెడ్డి ఎండి జనరల్ మెడిసిన్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రణీత్ కుమార్, డాక్టర్ దిలీప్ కుమార్ రెడ్డి ఎంఎస్ ఆర్థోపెడిక్, డాక్టర్ రమణారెడ్డి ఎంబిబిఎస్ లు పాల్గొని దాదాపు 150 మంది కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మం దులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలను నిర్వహిం చడం ద్వారా ఆరోగ్య సమస్యలను పరిష్కరిం చుకోవచ్చున్నారు. కిడ్నీ, గుండె సమస్యలను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదన్నారు. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంచుకోవడానికి సాధ్యం అవుతుందని తెలిపారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది అధిక సంఖ్యలో జనాలు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఏం రామేశ్వరరావు, టిడిపి నాయకులు దేశం నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్ బాషా, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న కూటమి ప్రభుత్వం

- చేతికి వచ్చిన పంటలకు సాగునీరు లేక గొర్రెలకు వదిలిన వైనం..
- ఏప్రిల్ 15 వరకు హంద్రీనీవా కు నీరందించండి..



ఎండిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి,

**ఆలూరు,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో రైతులను కూటమి ప్రభుత్వం నట్టేట ముంచుతుందని చేతికి వచ్చిన పంటకు సాగునీరు లేక పశువులను పొలాల్లోకి వదిలారని వచ్చే నెల 15 వరకు హంద్రీనీవా కు నీరం దించాలని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం చింతకుంట,ఎం.కె పల్లి గ్రామస్థులు, రైతులు తమ పొలాలు చేతికి వచ్చే దశలో నీటిని నిలిపివేయడంతో పంటలు ఎండిపోయాయని హంద్రీనీవా కెనాల్ లో ఆధునీకరణ పనులు 15 రోజులు ఆలస్యంగా చేసినా ఇబ్బంది లేదని కానీ కూటమి నాయకులు జేబులు నింపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. అధికారు లును అడిగితే ముఖ్యమంత్రి పైన చెబుతున్నారని కూటమి ప్రభుత్వానికి మరొక సారి రైతుల పై ప్రేమ లేదని తెలిపోయిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన వారిని అరెస్ట్ చేయాలి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా దూబచర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని బహుజన విద్యార్థి వేదిక జాతీయ అధ్యక్షులు బీవి.రమణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ మనువాద చీకట్లను చీల్చిన బహుజన జ్ఞాన శిఖరం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను అనేక చోట్ల అవమానాల పాలు చేస్తున్నారన్నారు. మూడు రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లాలోని ఎస్సి నియోజకవర్గ పరిధిలో ఉన్న దూబచర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండతో అవమానించా రన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల ప్రాణంలేని విగ్ర హాలపై పాసవికంగా దాడి జరిపి కాళ్ళు, చేతులు విరగొట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# జిల్లాలో కార్డన్ సర్చ్

## – మద్యం, నాటుసారా, వాహనాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న వాహనాలు

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని ఆయా సబ్ డివిజన్లలోని పోలీసు స్టేషన్‌లలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల టూ టౌన్, బనగానపల్లె, సంజామల, ఆళ్లగడ్డ టౌన్, ముచ్చుమర్రి, తదితర పోలీసు స్టేషన్‌ల పరిధిలో క్యూఆర్‌టి సిబ్బంది, పోలీసులు బృందాలుగా ఏర్పడి తెల్లవారుజామున కార్డన్ సర్చ్ నిర్వహించారు. అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని సుమారు 514 మోటర్ సైకిళ్లు, 6 ఆటోలు స్వాధీనం చేసుకుని 9 క్వార్టర్ బాటిళ్లు, 10 లీటర్ల సాటుసారా సీజ్ చేశారు. అనంతరం గ్రామాల్లో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నేర నియంత్రణలో భాగంగా రౌడీ షీటర్లకు ఆయా స్టేషన్‌ల పోలీసులు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ నేర ప్రవృత్తి విడిచి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవించాలని అన్నారు. అలాగే జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరాతీశారు.

# వాటర్ షెడ్ పనులను పరిశీలించిన గౌరు జనార్ధన్‌రెడ్డి



పనుల పరిశీలనకు వెళ్తున్న గౌరు జనార్థన్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** వాటర్ షెడ్ల ద్వారా కుంటల్లో పూడికతీత పనులను టిడిపి యువ నాయ కులు గౌరు జనార్ధన్ రెడ్డి ఆదివా రం పరిశీలించారు. మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో కుమ్మరి కుంట,గల్చ్ కుంటలను పరిశీలించి మాట్లాడారు. పూడిక ˇతీత వలన మూగజీవాలు, రైతుల కు ఉపయోగకరంగా నీరు నిల్వ ఉండేందుకు ఉపయోగపడుతుం దని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన పవన్ నూతన హిటాచి210కు పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, కాజామియ్య, సర్కార్, తలారి విజేయుడు, బుజ్జప్ప, హుస్సేన్, షంషీద్దిన్, మొల్ల జాకీర్, పూడిచర్ల సూర రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీత వ్యర్థాలను త్వరితగతిన తొలగించాలి

## – నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు



పనులను పరిశీలిస్తున్న కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగరలలోని మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టిన అనంతరం వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన సి క్యాంపు, చెక్‌పోస్టు, ఎన్ఆర్ పేటలోని వివిధ కాలనీల్లో పర్యటించారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా ప్రతివీధి చివరి వరకు పూడికతీత పనులను పకడ్బందీగా చేపట్టాలని, పారిశుద్ధ్యం లోపించకుండ తగు చర్యలు తీసుకోవాలని కమీషనర్ సూచించారు. రహదారులు అపరిశుభ్రంగా ఉండకూడదని, తనిఖీదారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మురుగు కాలువలపై ఆక్రమణలను పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకొని తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారుడు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు తక్కువ ధరకే 'ఎంఆర్ఐ' స్కాన్ పరీక్షలు చేయాలి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'మానవతా దృక్పథం తో అతి తక్కువ ధరకే ఆదోని ప్రాంతంలోని పేద ప్రజలకు ఎంఆర్ఐ స్కాన్ పరీక్షలను నిర్వహించాలి' అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్ యాజమాన్యానికి సూచించారు. ఆదివారం ఆదోని పట్టణంలో ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్ లో నూతన ఎంఆర్ఐ స్కానింగ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ఎంఆర్ఐ స్కానింగ్ కేంద్రం సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఆదోని నియోజకవర్గంలో ఎక్కువ శాతంవారు నిరుపేదలు, మధ్యతరగతి చెందినవారే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇక్కడి పేదలకు, మధ్యతరగతి ప్రజలకు పెద్ద జబ్బులు వచ్చినట్లయితే ఖరీదైన వైద్యానికి లక్షలాది రూపాయలను అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఎమ్మెల్యే ఆవేదన


.ఎంఆర్ఐ స్కానింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి.

వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత ఎంఆర్ఐ స్కానింగ్ కేంద్రం అలాగే పేదలకు అందుబాటులో ఉచిత వైద్యం, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు వంటి అంశాలపై మొన్న అసెంబ్లీలో తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు స్పష్టం చేశారు. పేద రోగులను దృష్టిలో పెట్టుకొని ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్ యాజమాన్యం మన ఆదోని ప్రజలకు తక్కువ ధరకే ఎంఆర్ఐ స్కాన్ పరీక్షలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే పార్థసారథి సూచించారు. దీనికి ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్ యాజమాన్యం స్పందించింది. కర్నూలు నగరంలో కంటే తక్కువ ధరలకే ఆదోని ప్రాంత ప్రజలకు ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. మున్సిపల్ చైర్ పర్సన్ బోయ శాంత, టిడిపి రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు మధుసూదన్ శర్మ, వైద్యులు డాక్టర్ వినయ్, కార్తీక్, అంకుర్ పటేల్, మధుసూదన్, డాక్టర్ బాలాజీ, ఆదిత్య నర్సింగ్ హోమ్ డాక్టర్ శ్రీనివాస రావు, మాజీ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ రమా మని, ఓఎం కృష్ణమూర్తి, డాక్టర్ గంగాధర్ రావు, డాక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులకు బేడీలు వేయడమే 30యాక్టు




**డోన్, మేజర్‌న్యూస్:** ప్రజల హక్కులక బేడీలు వేయడమే 30యాక్టు ముఖ్య ఉద్దేశ్యమని, అలాంటి యాక్టును అమలులో పెట్టడం సిగ్గుచేటని సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోయిలకొండ నాగరాజు, నక్కి శ్రీకాంత్, కొండయ్య, టి.శివరాం, రామాంజినేయులు, నాగమద్దయ్య, ఎస్‌వి.చిన్నరహిమాన్‌లు అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన హక్కులను కూడా ప్రశ్నించకుండా చేయడమంటే చాలా దుర్మార్గమైన ఆలోచనకుటమి ప్రభుత్వం చేస్తుందని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం కూడా ప్రజల హక్కులకు భంగం కలిగించే విధంగా ఎక్కడా పడితే అక్కడ ముందస్తూ అరెస్ట్ చేస్తుంటే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. అదే తప్పును నేడు కూటమి ప్రభుత్వం చేస్తుందని, వారికి కూడా ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. కావున వెంటనే డోన్ మండలంలో తక్షణమే 30యాక్టును ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం - బుడగజంగం నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** బుడగ జంగాల కులా సంక్షేమాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు తీర్మాణం చేసి బుడగ జంగాల కులాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని బుడగ జంగం సంఘం నాయకులు జంబన్న, పెద్దన్నలు అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ జాబితాలో బుడగ జంగాల కులాలను చేర్చేందుకు తీర్మాణించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిలకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముందుకు పాతస్టాండ్‌లోని అంబెద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వెనుకబాటు తనంతో బుడగజంగాల కులస్తులు అభివృద్ధికి



ఆమడ దూరంలో దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం బుడగ జంగాల కులాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎస్సీ జాబితాలో చేర్చేదుకు తీర్మాణించడం హర్షనీయమని అన్నారు. బుడగ జంగాల కులాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పిఎస్ నాగరాజు, గోవిందు, పెద్దన్న, చిన్న జంబన్న, శివలింగం, లింగస్వామి, బలరాము, దూపం పెద్దన్న, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆదివారం ఆదోని పట్టణం లోని స్థానిక వైసీపీ కార్యాలయంలో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్.. సాయి ప్రసాద్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కేక్ ను కట్ చేసి, వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అదేవిధంగా ఆదోని పట్టణ వైసీపీ అధ్యక్షుడు దేవా, మండల యూత్ అధ్యక్షుడు నల్లారెడ్డి, టౌన్ సెక్రటరీ తాయన్న, గిడ్డయ్య, సత్యలు ఆదివారం హైదరాబాద్ లో ఉన్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. స్వీట్లు తినిపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదోని నియోజకవర్గ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదోని నుంచి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కార్యకర్తలకు, అభిమానులకు, పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా సాయి కృతజ్ఞతలు తెలియజేశారు. సాయిప్రసాద్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తమ అభిమాన నాయకుడి పట్ల కొండంత అభిమానాన్ని ఘనంగా చాటుకుంటున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావలి సూచనలతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని అన్నారు. అలాగే 17 మంది మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారికి గుర్తించి వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని తెలిపారు. అతి వేగంగా నడిపి ప్రమాదాలకు గురికాకూడదని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకుండా వారి తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## డ్వాక్రా మహిళలకు ఉల్లాస్ పరీక్షలు

**బనగానపల్లెరూరల్,న్యూస్:** డ్వాక్రా సంఘాలలో సభ్యులుగా అక్షరభ్యాసం లేని వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వయోజన విద్య అందించాలన్న ఉద్దేశంతో నిరక్షరాస్యులకు అక్షరాన్ని నేర్పించే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని అందులో నేర్చుకున్న మహిళలకు ఆదివారంనాడు ఉల్లాస్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని బనగానపల్లె వెలుగు ఏపిఎం అడ్డాకుల శ్రీనివాసులు తెలిపారు. బనగానపల్లె మండల పరిధిలో దాదాపుగా 75కేంద్రాలలో 2100మంది డ్వాక్రా మహిళలు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 1744 మంది పరీక్షలు వ్రాయడం జరిగిందన్నారు. గత మూడు నెలల నుండి ఉల్లాస్ వయోజన విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు అక్షరాస్యత కల్పించడం జరిగిందని వారు తెలిపారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి పూత, పిందె దశలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటిడిఏ, శ్రీశైలం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ బిసి ధనుంజయ మాట్లాడుతూ పచ్చి పూత దశలో ఇమిడా క్లోప్రిడ్ 0.3 ఎంఎల్ లీటరు నీటికి, కార్బెండజిమ్ ఒక గ్రాము లీటరు నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలని తెలిపారు. తెల్లపూత దశలో పరాగసంపర్కం జరుగుతుందని కాబట్టి ఎటువంటి మందులు పిచికారి చేయకూడదని తెలిపారు. పూత మాడిపోయిన తరువాత హెక్సాకోనజోల్ 2 ఎంఎల్ లీటరు నీటికి మరియు మోనోక్రోటోఫాస్ 1.5 ఎంఎల్ లీటరు నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలని తెలిపారు. పిందె ఎదుగుతున్న సమయంలో 13-0-45 ఐదు గ్రాములు లీటరు నీటికి మరియు సూక్ష్మ పోషకాల మిశ్రమం ఐదు గ్రాములు లీటరు నీటికి మరియు ప్లానోఫిక్స్ 5 ఎంఎల్ 20 లీటర్ల నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలని తెలిపారు. మామిడి కాయలు ఎదిగేటప్పుడు వాటికి కవర్లు తొడగడం ద్వారా బీడపీడల్ని నివారించి అధిక నాణ్యతతో అధిక దిగుబడులు రాబట్టవచ్చని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారిణి చందన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు విహెచ్‌ఏ వెంకట శివుడు, వేల్పనూరు విహెచ్‌ఏ స్వర్ణలత, విఏఏలు, ఎంపీఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార వచ్చిన చెక్కులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదివారంనాడు పంపిణీ చేశారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తామంతా పని చేస్తున్నామని మంత్రి బి.సి అన్నారు. సి.ఎం రిలీఫ్ ఫండ్ ద్వార పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. నేడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 36మందికిగాను 36లక్షల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు అండ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** తమతో పాటు కలిసి చదువుకొని, తమతోపాటు తిరిగి చిన్ననాటి నుండి స్నేహపూర్వకంగా మెలిగి ఈనెల 17వ తేదిన మృతి చెందిన తోటి స్నేహితుడు నాయకంటి దానమద్దయ్య కుటుంబానికి తోటి స్నేహితులు ఆదివారం అండగా నిలిచారు. 1994-1995 సంవత్సరానికి చెందిన తోటి స్నేహితులు తోటి స్నేహితుడు నాయకంటి దానమద్దయ్య కుటుంబానికి రూ.32వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు సుధీర్‌రెడ్డి, రాజావీరన్నచారి, ఏపి.రాజు, అల్లబకాష్, మహేష్, మాసుమ్‌వలి, కేశన్న, దివాకర్, సెంట్రింగ్ యేసయ్య, అనీల్, మనోహర్, నాగయ్యలు పాల్గొన్నారు.



## విజయవంతంగా 54వ ఉచిత వైద్య శిబిరం


రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు


వచ్చిన వారికి అన్నదానం చేస్తున్న డైరెక్టర్ షేక్షావలిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 54వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలుకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీగురురాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత డాక్టర్ దస్తగిరిరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని డైరెక్టర్ షేక్షావలిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేస్తున్న దస్తగిరెడ్డి సేవలఉ అభినందనీయమన్నారు. ప్రతినెల చివరి ఆదివారం పేదలకు వైద్య శిబిరంలో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. ఈవైద్య శిబిరంలో దాదాపు 1000మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండెజబ్బులు, బీపీ, షుగరు, మెకాళ్ళ నొప్పులు, కంటివ్యాధులు, ముక్కు, గొంతుకు సంబంధించిన జబ్బులకు దంత వ్యాధులు, చర్మవ్యాధులకు వైద్య సేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలిపారు.

## వాసవి యువజన సంఘం అధ్యక్షులుగా తొమ్మండ్రు వినోద్ కుమార్



**చాగలమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని వాసవి యువజన సం ఘం అధ్యక్షులుగా తొమ్మండ్రు వినోద్ కుమార్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జూటూరు వినయ్ అధ్యక్ష కాలం ముగియడంతో వినయ్ అధ్యక్షతన తొ మ్ముండ్రు వినోద్ కుమార్ ను నూతన అధ్యక్షునిగా ఉపాధ్యక్షులుగా కామిశెట్టి మధును ఎన్నుకోవడం జరిగింది మరో 14 మందిని నూతన కమిటీలో ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం తొమ్మండ్రు వినోద్ కుమార్ కుమార్ మాట్లాడుతూ యువకులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలన్నారు, స్వయం ప్రతిపత్తితో ఆర్యవైశ్య యువజన సంఘం సంఘానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. బాధ్యతను అప్పజెప్పడంతో మరింత బాధ్యత నాపై పెరిగిందని కృత నిశ్చయముతో పనిచేసి ఆర్యవైశ్య యువజన సంఘాన్ని ముందుకు నడిపిస్తానన్నారు. ప్రతి ఒక్కరూ నాతో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో యువజన నాయకులు ఐడియా బాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన జనసేన నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజల దాహార్తిని తీర్చడం కొరకు జనసేన ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని స్థానిక ఇందిరా నగర్ నందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్, మాజీ సర్పంచ్ ఆలా మోహన్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జనసేన నాయకులు మౌలాలి, దస్తగిరి, వీరయ్య, దత్తు, మహేష్, పాపారాయు డు, పెద్దయ్య, ప్రకాష్, మద్దిలేటి, అంజి, దొరపల్లి సాయి, రఘు, జయచంద్రలు పాల్గొన్నారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

- లయన్స్ గవర్నర్ మాఘం గౌతం
- లయన్స్ గవర్నర్ పర్యటన సందర్భంగా మూడు లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు.





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయని లయన్స్ గవర్నర్ మాఘం గౌతం అన్నారు. ఆదివారం లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతం నంద్యాల పర్యటన సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజుల నిర్వహణలో, ఐ.ఎమ్ ఏ .రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,లయన్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ,లయన్స్ జిల్లా చైర్మన్,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.పీ.వి. రమణయ్యల పర్యవేక్షణలో పట్టణంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించిన భారీ సేవా కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, కూర ప్రసాద్ అరవేటి రాఘవేంద్రల సహకారంతో పేద మహిళకు ఉపాధి కోసం తోపుడు బండి, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లగిశెట్టి విజయ్ కుమార్ శెట్టి,రావుస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి,తోట శ్రీనివాస్, కూర మురళీకృష్ణ ప్రసాద్,పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్ ,గోళ్ళ సుదర్శనం, రామన్న, సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్ ఆర్ల వెంకటస్వామిల సౌజన్యంతో 15 మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్లు,బేకర్స్ పార్క్ అధినేత సవ్వా మనోహర్ రెడ్డి, దంత వైద్యులు డాక్టర్ రాజీవ్,ఇమ్మడి వెంకట రామకృష్ణుడు, రాయసం బాబురావు, శ్రీ రామ డిజిటల్ అధినేత చంద్రమోహన్ ల ఆర్థిక సహకారంతో 5 చక్రాల కుర్చీలు,బవిరిశెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, రావుస్ కళాశాల మౌని చంద్ర, రాహుల్ ప్రింటర్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి, దూదేకుల దస్తగిరి, నాగ వీరాంజనేయులు విరాళంతో ఆరు మంది బధిరులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. 22 మంది పేద విద్యార్థులకు రెండు వేల రూపాయల చొప్పున గోళ్ల సుదర్శనం,బాల అకాడమీ రవీంద్రనాథ్,ఎలుకూరి సురేష్, చింతమాని లాలి స్వామి,గుండె వైద్య నిపుణులు డాక్టర్ మురళీకృష్ణ ల సహకారంతో ఉపకార వేతనం అందజేశారు. నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్స్ అధినేత రమేష్ సౌజన్యంతో 10 మంది దివ్యాంగులకు నెలవారి మందులు అందజేశారు. స్థానిక స్నేహ వృద్ధాశ్రమానికి లయన్స్ యువజన విభాగం సభ్యులు కూర ప్రసాద్, రాజ్ భవన్, వంకదారి భరత్, కిషోర్ , సుహాస్ రాఘవ, పవన్, రాఘవ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సందీప్, సుజిత్ రాఘవ, బొగ్గరపు పవన్ ల సౌజన్యంతో 100 కేజీల కంది బేడలు అందజేశారు. స్నేహ వృద్ధాశ్రమంలో స్వామి రెడ్డి, ఉపేంద్ర రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. నంద్యాల శివార్లలో పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ స్వాగత బోర్డ్ ను లయన్స్ గవర్నర్ మాఘం గౌతం ఆవిష్కరించారు. పోలూరురోడ్డు లో ఉన్న జీవనజ్యోతి అంధుల పాఠశాలలో ఉన్న 25 మంది అంధ విద్యార్థులకు కాస్మెటిక్స్ కిట్లు,50 కేజీల బియ్యం లైన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ల నాగరాజు సౌజన్యం తో అందజేశారు. 40 మంది దివ్యాంగ కుటుంబాలకు ఉగాది, రంజాన్ సరుకుల కిట్లను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కుంచా మహేశ్వరరెడ్డి,లెక్చరర్ కుమ్మరి సురేష్, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ రొడ్డా సుంకయ్య, పాలూరి ప్రశాంత్,జాకీర్ హుస్సేన్ ,డివి సుబ్బయ్యల సహకారంతో అందజేశారు.లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకులు పసుపులేటి రఘురాముడు సహకారంతో అందించారు.వివిధ సేవా కార్యక్రమాలకు సహకరించిన దాతలను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కసెట్టి వేణుమాధవ్, ఎం.పీ. వి. రమణయ్య, సతీష్ కుమార్ ల సహకారంతో శాలువా పూలమాలలతో సత్కరించి అభినందించారు. మధ్యాహ్నం బాలాజీ కళ్యాణమండపం సమావేశ భవనంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత ఐదు దశాబ్దాల పైగా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న దని ప్రశంసించారు. జీవనజ్యోతి అంధుల పాఠశాలకు క్లాస్ రూమ్ బెంచీల కోసం విరాళం ప్రకటించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు పలువురు తమ పిల్లలను లయన్స్ క్లబ్ లో చేర్పించి వారితో సేవా కార్యక్రమాలను నిర్వహింప చేసి సేవా వారసత్వాన్ని అందించడం విశేషం అన్నారు. పిల్లలకు ఆస్తులతో పాటు సేవా తత్వాన్ని కూడా వారసత్వంగా పంచాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ మాజీ చైర్మన్ ఏ. వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ అంధుల కోసం కృత్రిమ మేధ తో రూపొందించిన కంటి అద్దాలను నంద్యాలలో, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో దృష్టిలోపం ఉన్నవారికి అందించడానికి అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థతో సంప్రదిస్తామని ప్రకటించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్ భవిష్యత్తులో నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామని ప్రకటించారు . లయన్స్ గవర్నర్ మాఘం గౌతమ్ ను నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సంస్థల మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్ , జాన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నెల్లూరు లయన్స్ క్లబ్ నాయకులు విక్రమ్, కిరణ్, ఎంపీ వి రమణయ్య,లయన్స్ సభ్యులు, వివిధ సేవా కార్యక్రమాలకి సహకరించిన దాతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి






**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విప్లవకారులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతిని నంద్యాల జిల్లాలో విద్యార్థి సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**భగత్‌సింగ్ ఆశయాలను సాధిస్తాం – పిడిఎస్‌యు**

పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ అని అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు భారతదేశం స్వాతంత్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవకారులు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని తెలిపారు. ఉద్యోగాల హామీ కలగానే మిగిలిపోయిందన్నారు. మరో వైపు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, రక్షణ, విమాన, బొగ్గు గనులను కార్పోరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. 16,437 పోస్టులతో కూడిన మెగా డిఎస్సీ విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయలేదని అన్నారు. విశ్వ విద్యాలయాలను విధ్వంసం చేసే యూజిసి నూతన నిబంధనలు, విద్య, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. యువత స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

**భగత్‌సింగ్ ఆశయ సాధనకై కృషి చేయాలి – సిపిఎం**

భగత్‌సింగ్ ఆశయ సాధనకై యువత కృషి చేయాలని సిపిఎం నేతలు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్‌లు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటాల్లో పాల్గొనాలని అన్నారు. భగత్‌సింగ్ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పార్లమెంట్‌పై బాంబు వేసి అక్కడే నిలబడి తన వాణిని ప్రజలకు వినిపించారని అన్నారు. జైలులో ఉండి ఎన్నో పుస్తకాలను రచించారని అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. బ్రిటిష్ పాలన కంటే బీజేపీ పాలన దుర్మార్గంగా ఉందని ఈ పాలనలో కార్మికులు, రైతులు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

**సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం – పిడిఎస్‌యు**

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 94వ వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంబాబు, న్యూ డెమోక్రసీ కార్యదర్శి శంకర్‌లు మాట్లాడుతూ వలస పాలకుల దోపిడి కి వ్యతిరేకంగా పోరాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో నిద్రపోయిన వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు అన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా భగత్‌సింగ్ పోరాడారని అన్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మతతత్వ విధానమేనని దేశంలో ప్రజాస్వామ్య దేశంలో మత విధ్వేషాలను పెంచి పోషిస్తూ ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. యువత వీటన్నింటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాలు, వామపక్ష సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం 24 మార్చి 2025

# ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రౌడీషీటర్లను హెచ్చరించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, నేర చరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరచరిత్ర గల వారికి, రౌడీషీటర్లకు, చెడు నడత కలిగిన వారికి జిల్లా వ్యాప్తంగా కర్నూలు 199, ఆదోని 87, పత్తికొండ 112, ఎమ్మిగనూరు 186 మొత్తం 584మందికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారన్నారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించే వారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ చేశారని తెలిపారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి



పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరాతీశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# నేటి తరం నటులకు స్ఫూర్తి వెంకట నర్సు నాయుడు



జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వెల్దుర్తి వెంకట నర్సు నాయుడు తన నటనతో మధురమైన గాత్రంతో అలనాటి ఆంధ్ర శ్రోతలను ఉర్రూతలూగించారని ఆయన నేటితరం నటులకు స్ఫూర్తి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి స్థానిక టీజీవి కళాక్షేత్రంలో వెల్దుర్తి వెంకట నర్సు నాయుడు 38వ వర్ధంతి సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య నాయుడు మనవడు వెంకట నాయుడు, హెచ్ చంద్రన్న, పి రాజారత్నం, హనుమంతురావు చౌదరి తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తి ఓబులయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నాటికి నేటికి గయోపాఖ్యానంలో అర్జునుడు పాత్ర అంటే నాయుడు గుర్తుకు వస్తారని ఆయన స్ఫూర్తి నేటి రంగస్థల నటులకు ఆదర్శం కావాలన్నారు. హెచ్ చంద్రన్న మాట్లాడుతూ ఆయన నాటకంలో ఉన్నారంటే కాంట్రాక్టర్లకు కాసులవర్షం ఉంటుందన్నారు. వేలాదిమంది ప్రేక్షకులు హాజరయ్యేవారన్నారు. ఈ సందర్భంగా ధూపం తిరుమల తేజ, ధూపం రామకృష్ణ బొబ్బిలి నాయుడులను సత్కరించి టీజీవి కళాక్షేత్రం తరుపున పారితోషకం అందచేశారు. అలరించిన రామాంజనేయ యుద్ధం :- చాలాకాలం తర్వాత కర్నూలులో రామాంజనేయ యుద్ధం నాటకం ప్రదర్శన జరిగింది. ఈ నాటకానికి ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరామునిగా తిరుమల తేజ, ఆంజనేయునిగా బొబ్బిలి నాయుడులు పాత్రలను పోషించారు. వారి ప్రతి పద్యానికి ఆడిటోరియం కరతాల ధ్వనులతో మార్మోగింది.

## పొదుపు మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ధ్యేయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** స్వయం సహాయ సంఘాలలో నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ కార్యక్రమం ధ్యేయమని అడల్ట్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ ఎంపిపి పాఠశాలలో పొదుపు మహిళలకు పరీక్షను నోడల్ అధికారి జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎఇఎడి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువురాని పొదుపు మహిళలను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత,క్రియాత్మక అక్షరాస్యతలను నేర్పించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందిస్తు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టీచర్ శోభ, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు




**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సునీల్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు మండలంలోని రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవన్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించే వారిపై గట్టి నిఘా ఉంటుందన్నారు. సత్ప్రవర్తనతో జీవించి నేర ప్రవృత్తికి స్వస్తి పలికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం వారి జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరాతీశారు.

## ఘనంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి



**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆదివారం యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవధ్యక్షులు సుబ్బరాయుడు, జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు బాబు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యంశెట్టిలు మాట్లాడుతూ 23 ఏళ్ళ వయస్సులోనే స్వాతంత్ర్య సమర యోధుడిగా పోరాడి, ఉరికొయ్యను ముద్దాడిన వ్యక్తి భగత్‌సింగ్ అని కొనియాడారు. జలియన్ వాలాబాగ్ ఉదంతం తరువాత భగత్‌సింగ్ ఉద్రేకంతో, ఆవేశంతో ఎలాగైనా తెల్లదొరల పాలన నుండి విముక్తి కావాలని ఆశించి, అనేక కష్టనష్టాలను చవిచూసిన మహనీయుడు భగత్‌సింగ్ అని, అలాంటి వారి అడుగుజాడల్లో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుభాన్, రవిశేఖర్, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో వ్యక్తి మృతి



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని పేరా బిల్డింగ్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో దానియేల్ (45) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన దానియేల్ స్కూటర్ పై ఆళ్లగడ్డకు వెళ్తుండగా టర్బో లారీ ప్రమాదవశాత్తు ఢీకొని మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మిరప రైతులకు కష్టాలు



మిరప పంటను ఆరబెట్టకుంటున్న రైతులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మిరప రైతులు అవస్తలు పడ్డారు. ఏ గ్రామంలో చూసినా మిరప, మొక్కజొన్న, పొగాకు పంట ఉత్పత్తులను కలాల్లో ఆరబెట్టుకున్నారు. ఈ అకాల వర్షానికి పంట దిగుబడులు తడిచిపోకుండా కాపాడుకోవడానికి నానా అవస్తలు పడ్డారు. ఆదివారం ఉదయం పంట దిగుబడులపై కప్పి ఉంచిన ప్లాస్టిక్ పట్టలను తొలగించి ఆరబెట్టుకున్నారు. ఈ వర్షం వేసవి నుంచి ఉపశమనం కల్పించినప్పటికీ రైతన్నలకు మాత్రం ఇబ్బందులు కల్గించింది.

## పేద రోగులకు పీఎం రిలీఫ్ ఫండ్ రూ.12లక్షలు విడుదల



ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద రోగులకు ప్రధానమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని నంద్యాల జిల్లాలో నలుగురు పేద రోగులకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.12లక్షల నిధులు నా ద్వారా రోగులకు విడుదలయ్యాయని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ నాగలూటి బీసీ కాలనీకి చెందిన షేక్ గౌసియా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నదని అలాగే నంద్యాల బాలసుబ్బయ్యతోట ప్రాంతానికి చెందిన దేవి, కరిమద్దెల గ్రామానికి చెందిన గాయత్రి, సుంకేసులకు చెందిన పెద్ద సుబ్బయ్యలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారని రోగులు, వారి కుటుంబ సభ్యులు తమను సంప్రదించడంతో ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సహకారం అందించేందుకు తన ఎంపీ లెటర్ ద్వారా పీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపడంతో ప్రధానమంత్రి కార్యాలయం వెంటనే స్పందించి ఒక్కొక్క బాధితులకు రూ.3లక్షలు చొప్పున నలుగురు రోగులకు రూ.12లక్షలు పీఎం నిధులు నేరుగా రోగి బ్యాంక్ అకౌంట్‌కే జమ చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు

## శ్రీశైలంలో జోరు వాన



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మండలం పరిధి లో ఆదివారం మధ్యాహ్నం జోరు వాన కురి సింది. దీంతో దట్టమైన నల్లమల అడవుల గుండా కైలాస ద్వారం ద్వా రా శ్రీశైలం చేరుకునే భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. కొంతమంది జోరు వానలో సహితం నడక యాత్ర సాగించగా..మరి కొందరు పట్టలు కప్పుకొని పాదయాత్ర కొనసాగించారు.క్షేత్ర పరిధిలో భక్తులు వసతి గృహాలకే పరిమితమయ్యారు. సున్నిపెంటలో రోడ్లన్నీ జలమయమై పాదాచారలు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## సంజన్న హత్య కేసులో ముద్దాయి అరెస్టు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని షరీన్ నగర్‌లో ఈ నెల 14న జరిగిన సంజన్న హత్య కేసులో మరో ముద్దాయి సావిత్రిని అరెస్టు చేసినట్లు 4వ పట్టణ ఎస్ఐ గోపినాథ్ తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల మేరకు సంజన్న హత్య కేసులో ఈ నెల 21న ఐదుమంది ముద్దాయిలను ఎస్పి ఆద్వర్యంలో అరెస్టు చేసి జైలుకు పంపగా 6వ ముద్దాయి అయిన వడ్డే రామాంజనేయులు అలియాస్ అంజి భార్య వడ్డే సావిత్రిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.